


## హోలిస్పిరిట్ పవర్ మినిస్ట్రీస్, రేణిగుంట

# ప్రచురము

**మూలవాక్యము:**

మత్తయి 12:18 ఇదిగో ఈయన నా సేవకుడు ఈయనను నేను ఏర్పరచుకొంటిని. ఈయన నా ప్రాణమున కిష్టుడైన నా ప్రియుడు ఈయన మీద నా ఆత్మ నుంచెదను. ఈయన అన్యజనులకు న్యాయవిధిని ప్రచురము చేయును.

ప్రచురము అనగా నోటి మాటతో అధికము చేయటం. దేవుడు చెప్తున్న మాట ఏంటంటే ఆయన న్యాయవిధిని ప్రచురము చేయమని. కాబట్టి అన్యజనుల మధ్య మనము చేయవలసిన మన పనిని ఆయన జ్ఞాపకము చేయుచున్నాడు. కీర్తనలలో చెప్తున్నట్టు కీర్తన 51:15 **ప్రభువా, నా నోరు నీ సుత్తిని ప్రచురపరచునట్లు నా పెదవులను తెరువుము.** కాబట్టి మన నోటితో ఆయన్ని ఎలా ప్రచురపరచాలో, ఏవేవి ప్రచురపరచాలో చూద్దాం.

**1. నామము ప్రచురము చేయుటకై నియమించుట:**

నిర్గమ 9:16 నా బలమును నీకు చూపునట్లును, భూలోకమందంతట నా నామమును ప్రచురము చేయునట్లును ఇందుకే నేను నిన్ను నియమించితిని.

**2. క్రియలు ప్రచురము:**

కీర్తన 9:11 సీయోనువాసియైన యెహోవాను కీర్తించుడి. ఆయన క్రియలను ప్రజలలో ప్రచురము చేయుడి.

**3. చేతి పని ప్రచురము:**

కీర్తన 19:1 ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది.

**4. ప్రవచనము:**

కీర్తన 22:22 నీ నామమును నా సహోదరులకు ప్రచురపరచెదను. సమాజమధ్యమున నిన్ను స్తుతించెదను.

**5. స్తుతి ప్రచురము:**

**కీర్తన 51:15 ప్రభువా, నా నోరు నీ సుత్తిని ప్రచురపరచునట్లు నా పెదవులను తెరువుము.**

**6. కీర్తి ప్రచురము:**

కీర్తన 79:13 అప్పుడు నీ ప్రజలమును నీ మంద గొఱ్ఱెలమునైన మేము సదాకాలము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదము తరతరముల వరకు నీ కీర్తిని ప్రచురపరచెదము.

**7. మహిమ ప్రచురము:**

కీర్తన 96:3 అన్యజనులలో ఆయన మహిమను ప్రచురించుడి, సమస్త జనములలో ఆయన ఆశ్చర్యకార్యములను ప్రచురించుడి.

**8. నామము, క్రియలు ప్రచురము:**

యెషయా 12:4 యెహోవాను స్తుతించుడి. ఆయన నామమును ప్రకటించుడి. జనములలో ఆయన క్రియలను ప్రచురము చేయుడి. ఆయన నామము ఘనమైనదని జ్ఞాపకమునకు తెచ్చుకొనుడి.

**9. కీర్తి ప్రచురము:(దేశమంతట):**

మత్తయి 9:31 అయినను వారు వెళ్లి ఆ దేశమంతట ఆయన కీర్తి ప్రచురము చేసిరి.

**10. న్యాయవిధిని ప్రచురము:**

మత్తయి 12:18 ఇదిగో ఈయన నా సేవకుడు ఈయనను నేను ఏర్పరచుకొంటిని. ఈయన నా ప్రాణమున కిష్టుడైన నా ప్రియుడు ఈయన మీద నా ఆత్మ నుంచెదను. ఈయన అన్యజనులకు న్యాయవిధిని ప్రచురము చేయును.

**11. సువార్త ప్రచురించుట:**

1కొరింథీ 9:14 ఆలాగున సువార్త ప్రచురించువారు సువార్త వలన జీవింపవలెనని ప్రభువు నియమించియున్నాడు.

**12. ఆ సంగతులన్ని ప్రచురము:**

లూకా 1:65 అందునుబట్టి వారి చుట్టుపట్ల కాపురమున్న వారికందరికిని భయము కలిగెను. ఆ సంగతులన్నియు యూదయ కొండసీమలయందంతట ప్రచురమాయెను.

**13. శిశువును గూర్చిన మాటలు ప్రచురము:**

లూకా 2:17 వారు చూచి, యీ శిశువును గూర్చి తమతో చెప్పబడిన మాటలు ప్రచురము చేసిరి.

**14. రక్షణ మార్గము ప్రచురించువారు:**

అ.కా 16:17 ఆమె పౌలును మమ్మును వెంబడించి– ఈ మనుష్యులు సర్వోన్నతుడైన దేవుని దాసులు; వీరు మీకు రక్షణ మార్గము ప్రచురించువారై యున్నారని కేకలు వేసి చెప్పెను.

**15. యేసే క్రీస్తని ప్రచురము చేయుట:**

అ.కా 17:3 నేను మీకు ప్రచురము చేయు యేసే క్రీస్తయియున్నాడనియు లేఖనములలో నుండి దృష్టాంతములనెత్తి విప్పి చెప్పుచు, వారితో మూడు విశ్రాంతి దినములు తర్కించుచుండెను.

**16. విశ్వాసము ప్రచురము:**

రోమా 1:8 మీ విశ్వాసము సర్వలోకమున ప్రచురము చేయబడుచుండుటనుబట్టి, మొదట మీ యందరి నిమిత్తము యేసుక్రీస్తు ద్వారా నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.

**17. మరణమును ప్రచురించుట:**

1 కొరింథీ 11:26 మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రచురించుదురు.

**18. నామము సహోదరులకు ప్రచురము:**

హెబ్రీ 2:12 నీ నామమును నా సహోదరులకు ప్రచురపరతును, సమాజము మధ్య నీ కీర్తిని గానము చేతును అనెను.

**19. గుణాతిశయములను ప్రచురము:**

**1 పేతురు 2:9** అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు.

**ముగింపు:–** పైవన్ని ప్రచురపరచునట్లు పరిశుద్ధాత్మ దేవుడు **మన నోరు ఆయన స్తుతిని ప్రచురపరచునట్లు మనపెదవులను తెరుచును గాక. ఆమేన్...**